ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు హైదరాబాద్ లోని HICCలో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం కృత్రిమ మేధా రోడ్ మ్యాప్ ను విడుదల చేసింది.
2. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు.
3. ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సాయంత్రం హైదరాబాద్ లో ప్రదానోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేస్తారు.
4. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని.. దీనివల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

**AI SUMMIT**:

ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు ఈ ఉదయం హైదరాబాద్ లోని HICCలో ప్రారంభం అయింది. ప్రతి ఒక్కరి కోసం AI అన్న ఇతివృత్తంతో రెండురోజులు జరిగే ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, IT శాఖ మంత్రి D శ్రీధర బాబు లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశ్రమల వంటి రంగాలలో ఉత్పాదకతను మెరుగు పరిచే కృతిమ మేధా గురించిన పరిజ్ఞానాలు, వివిధ రంగాలపై AI ప్రభావం వంటి పలు అంశాలను ఈ సందర్బంగా లోతుగా చర్చిస్తున్నారు. గ్లోబల్ సమ్మిట్ లో AI రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ రోడ్ మ్యాప్ లో 25 కార్యక్రమాలను పొందుపరిచారు. అంతకు ముందు రాష్ట్ర IT మంత్రి D శ్రీదరబాబు మాట్లాడుతూ.. కృత్రిమ మేధ ఉపయోగానికి , AI అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిఉందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్దతులకు కట్టుబడి ఉంటూనే , AI వినియోగంపై కచ్చితమైన నియంత్రణలు అమలు చేయాలని భావిస్తున్నట్లు , సంబంధిత సంస్థలతో కలసి పనిచేస్తున్నట్లు చెప్పారు. నిరంతర ఆర్థికాభివృద్ధికోసం AIని వినియోగిస్తున్నట్లు

చెప్పారు. వచ్చే కొద్ది ఏళ్ళలో ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని AI బేస్డ్ పవర్ గా తీర్చిదిద్దనున్నట్లు, AI సిటీ ఉత్తమ పరిశోధనా, సృజనాత్మక ప్రోత్సాహకంగా పని చేస్తుందని మంత్రి చెప్పారు. AI సిటీలో AI స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే 5 ఏళ్లలో కోటి మందికి AI సేవలు అందించనున్నట్లు రాష్ట్ర IT ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు.

**MSL**

ఎదురుకాల్పులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం నీలాద్రిపేట అటవీ ప్రాంతంలో గ్రే హైండ్స్ బలగాలతో ఈ ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. గ్రే హౌండ్ కానిస్టేబుళ్లు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న మృతుల్లో ఉన్నట్లు గుర్తించారు. చత్తీష్ గడ్ నుంచి వలసవచ్చిన లచ్చన్న దళం ఈ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.
పీటీసీ..భద్రాద్రి కొత్తగూడెం

ఉత్తమ ఉపాధ్యాయులు
రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 103 మందికి ఈ రోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు ప్రదానం చేస్తున్నారు. ఈ సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే గురుపూజోత్సవంలో ఈ పురస్కారాలు అందచేస్తామని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం తెలిపారు. విజేతలకు ప్రశంసాపత్రం , పదివేల రూపాయల నగదుతో సత్కరిస్తారు.
డెస్క్

రాష్ట్రపతి-పురస్కారాలు

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో 82 మంది ఉత్తమ ఉపాధ్యాయులక ఇ సాయంత్రం పురస్కారాలు ప్రదానం చేస్తారు. సాయంత్రం 4 గంటల 10 నిమిషాల నుంచి FM గోల్డ్, ఇంద్రప్రస్థ, ఆకాశవాణి ఛానెల్స్ లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమవుతుంది.

పూర్వ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారు.

**NSD**

**తుమ్మల నాగేశ్వరరావు**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉదయం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో పర్యటించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ ఏడాది వానాకాలం పంటల సాగు అనుకూలంగా ఉందని భావించిన రైతులను అకాల వర్షం, మున్నేరు, ఆకేరు, వైరా ఏర్ల నుంచి వచ్చిన వరదలకు తీవ్ర నష్టం కలిగిందని , జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టు చెప్పారు. ఖమ్మం లో కరుణగిరి ముంపు ప్రాంతాలను మంత్రి సందర్శించారు. కాల్వలను కబ్జా చేయడం వల్ల వరద నీరు ప్రవహించే దారి లేకుండాపోయిందన్నారు. కాగా , జిల్లాకు చెందిన ఒక మాజీ మంత్రి కాల్వలను కబ్జా చేయడం వల్లనే పెనుముప్పు వాటిల్లిందని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

PTC, ఖమ్మం

**వరదసాయం..శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి ఉదారంగా సాయం అందించాలని , తక్షణ సాయం కింద రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అప్రమత్తత కారణంగా ప్రాణనష్టం తగ్గిందని తెలిపారు. నిర్మల్ , ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఆయన నిన్న పర్యటించారు. బీఆర్ఎస్ నాయకులు ఈ వర్షాలను రాజకీయం చేయకుండా వీలైతే బాధితులకు చేయూతనివ్వాలని శ్రీధర్ బాబు సూచించారు.

డెస్క్

**సింగూరు ప్రాజెక్ట్**

సంగారెడ్డి జిల్లా సింగూరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున వరద నీరు చేరుతుండటంతో మంత్రి దామోదార రాజనర్సింహ ఈ ఉదయం జలాశయం గేట్లు ఎత్తి నీటి విడుదలను ప్రారంభించారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 29.914 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 22.81 టీఎంసీలకు పైగా

ఉంది. జలాశయంలోకి 45 వేల క్యూసెక్కులకు పైగా వరద ప్రభావం కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తికి 2 వేల 700 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

PTC/SANGAREDDY

**బీజేపీ  పర్యటన**

భారతీయ జనతా పార్టీ   ప్రతినిధుల  బృందాలు రేపు రాష్ట్రంలోని   వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తాయి. కేంద్ర హోం  శాఖ సహాయ   మంత్రి బండి సంజయ్ నాయకత్వంలోని బృందం ఖమ్మం  , కోదాడ ప్రాంతాల్లో, ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలోని   బృందం  మహబూబాబాద్ , ములుగు ప్రాంతాల్లో పర్యటిస్తుందని , వరద నష్టాల వివరాలను సేకరించి  కేంద్రాని  నివేదిస్తారని పార్టీ  రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరించారు.

డెస్క్

..........

**నిర్మల్ నీతి ఆయోగ్**

నీతి ఆయోగ్ ఎంపిక చేసిన నిర్మల్ జిల్లా పెంబీ మండలంలో గర్భిణులకు, చిన్న పిల్లలకు వ్యాధినిరోధక టికాలు వేస్తున్నారని జిల్లా వైద్యాధికారి శాంతన్ రెడ్డి ఆకాశవాణికి తెలిపారు.

(బైట్)

పిటిసి, నిర్మల్

**వర్షాలు...వాతావరణం**

బంగాళాఖాతంలోమరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని  , దాని ప్రభావంతో  రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో రానున్న నాలుగురోజుల్లో    భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు      , ముఖ్యంగా తీర ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని   అధికారులు సూచించారు.  ఎగువ ప్రాంతం చత్తీస్ గఢ్ నుంచి  చర్ల మండలం తాలిపేరు జలాశయంలోకి పెద్ద ఎత్తున నీరు చేరుతోంది. దాంతో 15 గేట్లను ఎత్తి వరద నీటిని వదులుతున్నారు. కడపటి సమాచారం    అందేసమయానికి 46 క్యూసెక్కుల వరద నీటిని వదిలినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల్లో రాత్రి నుంచి ఆగిఆగి వర్షం పడుతోంది.  ఈ నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని జీహెచ్ఎంసీ సూచించింది.

డెస్క్

**వట్టెం పంపుహౌస్**

ముంపునకు గురైన పాలమూర్-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని వట్టెం(వెంకటాద్రి) రిజర్వాయర్ లో మునిగిపోయినా పంప్ హౌజ్ ను ఎక్సైజ్ , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. పంపులు మునిగి పోవడానికి గల కారణాలు , నిర్వహణ తదితర విషయాలపై ఆరాతీశారు. ప్రవాహం తగ్గిన వెంటనే టన్నెళ్ల వద్ద మోటార్లు ఏర్పాటు చేసి సొరంగ మార్గంలో నిలిచిన నీటిని తోడి వేయాలని ఆదేశించారు.

స్ట్రింగర్....మహబూబ్ నగర్

................

**సాగర్**

నాగార్జున సాగర్ లోకి నీటి రాక తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లు మూసివేశారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు, కాగా ప్రస్తుతం 587.30 అడుగులుగా ఉంది. ఎగువ నుంచి 39,210 క్యూసెక్కుల నీరు వస్తుండగా అతే మొత్తం నీటిని బయటకు వదులుతున్నారు.

పిటిసి, నల్లగొండ

**భద్రాద్రి-గోదావరి**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 44 అడుగులకు చేరింది. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కరకట్ట పైకి యాత్రికుల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా కిన్నెరసాని జలాశయంలో కూడా నీటిమట్టం పెరుగుతోంది. డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం 405 అడుగులకు చేరింది. అధికారులు 4 గేట్లు ఎత్తి 28 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

**మట్టి వినాయకుడు**

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను పూజించి , తద్వారా చెరువులు సరస్సులు కలుషితం కాకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణపై పై అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , రసాయన విగ్రహాలతో కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని పిలుపునిచ్చారు.

పీటీసీ...హైదరాబాద్

**ఓటర్ల జాబితా**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ-2025 ప్రక్రియ కింద ఓటరు జాబితాలను తప్పులు లేకుండా తయారు చేయడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ –జీహెచ్ఎంసీ- కమిషనర్ ఆమ్రపాలి కాట కోరారు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1 తేదీ నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన వారంతా ఓటర్లుగా నమోదుకు అర్హులేనని వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో చెప్పారు.

పీటీసీ...హైదరాబాద్

..............

**డాక్ అదాలత్**

ఈ నెల 26 తేదీన వీడియో కాన్ఫరెన్స్ ద్వార నిర్వహించే 47వ డాక్ అదాలత్ 11వ తేదీలోగా ఫిర్యాదుల అందచేయవచ్చని, హైదరాబాద్ రీజియన్ పోస్టుమాస్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. శ్రీకాంత్ తెలిపారు.

ఫిర్యాదుదారులకు లింక్ పంపుతామని, కనుక దరఖాస్తులో మొబైల్ నెంబరు , ఈమెయిల్ ఐ.డి., స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.

పీటీసీ... జనగామ

**<u>సైబర్</u> నేరాలు,**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలన్నా ఆశతో మోసపోతున్నారని పేర్కొన్నారు. అలాంటి ఫోన్లు వచ్చినా, సైబర్ నేరగాళ్ల బారిన పడినా ట్రోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

పీటీసీ....రాజన్న జిల్లా

**సీఎం..సమీక్ష**

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీప భవిష్యత్ లో రాష్ట్రం బిజినెస్ హబ్ గా మారే అవకాశం ఉన్నం దున , సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం వినియోగంలో లేని బీడు భూములను సౌర విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించేలా చొరవ చూపాలని నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఇలా ఉండగా , మంచిర్యాల జిల్లా పెగడపల్లి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం రెండో యూనిట్ లో విద్యుదుత్పత్తి నిన్న పునః ప్రారంభమైంది. 66 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్ లో సమగ్ర పరిశీలనలో భాగంగా జూన్ 15 నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు.

డెస్క్

**పొంగులేటి**

రాష్ట్ర ప్రజలు భారీ వర్షాలు , వరదలతో అట్లాడుతుంటే, ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖరరావు వారిని కనీసం పరామర్శించేందుకు కూడా ముందుకు రాలేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ ఎస్ నాయకులు , వరద బాధితులకు అండగా నిలవాల్సిందిపోయి ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడడడం శోచనీయమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, విపత్తుల నిర్వహణ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ వర్ష నష్టాలకు కారణమని తెలిపారు. వరదనీటిలో కారులో కొట్టుకుపోయి మృతిచెందిన శాస్త్రవేత్త అశ్విని కుటుంబసభ్యులకు మంత్రి ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయల చెక్ అందచేశారు.

డెస్క్